# పొడుపు కథలు

- కూర్పు : శ్రీనివాసరావు అయినాపురపు.

1. నాకు గుణ్టపు స్వారీ రాదు, అయినా స్వారీ చేస్తున్నాను.
నాకు కారు నడపడం రాదు, అయినా నడుపుతున్నాను.
నాకు పాట పాడడం రాదు, అయినా పాడుతున్నాను.
ఆ ఆనందాన్ని కోల్పోవాలని లేదు - ఆ లోకం నుండి బయటపడాలనీ లేదు.
అయినా ఎల్లకాలం ఆ లోకంలో ఉండడం సాధ్యం కాదు - బయటపడక తప్పదు.
ఏమిటా లోకం?

2. రాముడు తాటకి, మారీచులను సంహరించడానికి **ఇది** తీసాడు. మా అధ్యాపకులు చిన్నతనంలో మమ్మల్ని సక్రమమైన మార్గములో నడిపించడానికి ~~ఈ~~ శిక్షను విధించేవారు. దండం తీసేవారు కాదు సుమండి! 'నీకోదండం' అని వదిలేయకండి. ప్రయత్నించి చూడండి ఏమిటో **అది**.

3. తిరిగి తిరిగి అలసిపోయి ఆగినా, దయలేక మెలిపెట్టి మరీ నడిపిస్తారు నన్ను. ఎంత అలసినా నడిచినంతసేపూ ఒకే వడితో నడుస్తాను - లేకపోతే నన్ను త్యజిస్తారు మీరు. అప్పుడప్పుడు మీకు మేలుకొలుపు పాడడం నావంతు, మీరు నన్ను మెలి పెట్టినా సరే. మీకిష్టమైతే లేస్తారు, లేదా నా నోరు నొక్కేస్తారు కిక్కురుమనకుండా. చెప్పుకోండి నేనెవరో?

4. మేము చాలా సుకుమారులము. మా పుట్టుక ఎందరికో ఆహ్లాదాన్ని పంచుతుంది.
మీ అభీష్టము మేరకు మేము భగవంతుని పాదాల చెంతకూ చేరవచ్చు,
లేదా మీ కాళ్ళక్రింద నలగనూ వచ్చు.
దివంగతులకు శ్రద్ధాంజలి ఘటించేందుకు ఉపయోగ పడవచ్చు,
లేదా మగువల మక్కువ మేరకు తలకెక్కనూ వచ్చు.
నాయకుల గళాల్ని అలంకరించనూ వచ్చు,
నిరుపయోగంగా నేలకొరగనూ వచ్చు. మేమెవరిమి?

సమాధానములు పంపుటకు ఆఖరుతేదీ జూన్ 15. మీ సమాధానములు క్రింది చిరునామాకు ఉత్తరము ద్వారాగాని, e-mail ద్వారాగాని పంపవచ్చు.

Mailing Address: **Editor, Sanghamitra, 12450 Lyric Ct., Saint Louis, MO 63146.**

**e-mail :** susri@sanghamitra.org

వంద కిలోమీటర్ల నడకైనా ఒక అడుగుతోనే మొదలవుతుంది.